నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 02, మే 2024
పేజీలు: 04



# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- మార్నింగ్ వాక్‌లో వాకర్స్‌ను ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న శ్రీగణేష్
- కాంగ్రెస్ పథకాలకు ఆకర్షితులై కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్ సమక్షంలో భారీ చేరికలు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

ఒక్క అవకాశం ఇస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారని, కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ ప్రజలు కోరారు. కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని 3వ వార్డులో అంబేద్కర్ హర్ట్స్ లోని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై కంటోన్మెంట్ నియోజకవర్గ మిగతా 2లో..





# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే సంబరాలు

- వివిధ యూనియన్‌ల కార్మిక సోదరులతో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ
- కార్మిక, కర్షక సోదరులందరికీ "మే డే" శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు

వివరాలు 02లో..

# ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

- ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ.దిలీబన్ ఐఆర్ఎస్



వివరాలు 02లో..

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

- గౌరవ అధ్యక్షులు మంకాళి గురువయ్య

2





# బీసీలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం

- బీఆర్ఎస్, బీజేపీలకు బీసీలంటే అంత చులకననా?
- బీసీల కులగనున జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం...
- నాగర్‌కర్నూలు కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ వంగ గిరివర్ధన్ గౌడ్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ మే 2:

బీసీలకు అన్ని విధాలుగా న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యం పడుతుందని నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ వంగగిరి మిగతా 2లో..





# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

(మొదటిపేజీ తరువాయి..)

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అశోక్ మరియు అతని అనుచరులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శ్రీగణేష్. బొల్లారంలోని పబ్లిక్ గార్డెన్ లో మార్నింగ్ వాక్ లో వాకర్స్ ను కలిసి కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఒక అవకాశం ఇవ్వాలని, మరి అదే విధంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని కూడా భారీ మేజర్ తో గెలిపించాలని శ్రీ గణేష్ వాకర్స్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం జరగాలంటే

# కాంగ్రెస్‌తోనే సాధ్యం

(మొదటిపేజీ తరువాయి..)

వర్ధన్ గౌడ్ అన్నారు. దశాబ్దాలకాలంగా బీసీలకు మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని అన్ని రకాలుగా బీసీలను బిజెపి, టీఆర్ఎస్ పార్టీలు మోసం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. బుధవారం అచ్చంపేటలో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడాతు.. దేశంలో అనగారిన వర్గాల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేవలం ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. పదేళ్ల బిజెపి పాలనలో అనగారిన వర్గాల ప్రజలపై పన్నులు మోపి కేవలం సంపన్న వర్గాలకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం కొమ్ము కాస్తూ ప్రోత్సహించిందని ఆయన విమర్శించారు. ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను తగ్గించడంతో బీసీ ప్రజాప్రతినిధులు ఎంతోమంది వారి రాజకీయ ప్రాతినిధ్యాన్ని కోల్పోయారన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణ, భారతదేశంలో కుల గణనను నిర్వహిస్తామని హామీ ఇచ్చారన్నారు. తెలంగాణలో అధికారం చేపట్టిన తర్వాత కుల గణన చేపడుతున్నారన్నారు. బీసీ జనాభా ఉన్న తెలంగాణలో బీసీలకు కుల గణన అత్యంత ప్రయోజనకరమన్నారు. బీసీల అభివృద్ధి బీజేపీ వ్యతిరేకిస్తోందన్నారు. కుల గణనను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఓబీసీలకు కేంద్ర మంత్రిత్వ శాఖ లేదన్నారు. ప్రత్యేక మంత్రిత్వ శాఖ డిమాండ్‌ను బీజేపీ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ బీసీల కోసం ఏమీ చేయలేదన్నారు. అన్ని బీసీ కులాలకు బీసీ ఫెడరేషన్లు ఏర్పాటు చేయడంలో బీఆర్ఎస్ విఫలమైందన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయితే దేశ వ్యాప్తంగా కులగణన జరుగుతుందని, ఓబీసీలందరూ కాంగ్రెస్‌కు అండగా ప్రతి ఒక్కరు ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం

# నూతన కమిటీ ఎన్నిక

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 01:** ండపట్టణ కేంద్రంలో మాటేడ్ గ్రామంలో బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. గౌరవ అధ్యక్షులు మంకాళి గురువయ్య,సంఘం సలహా దారుడు కనుకుంట్ల నాగయ్య, అధ్యక్షులు కనుకుంట్ల చంద్రయ్య,ఉపాధ్యక్షులు మంకాళి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి మంకాళి యాకయ్య, కోశాధికారి మంకాళి యాకయ్య, పెయింటర్, నూతన కమిటీ నియమించినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు..ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుమంకాళి గురువయ్య మాట్లాడుతూ..కార్మిక సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని, కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. మేడే జెండా ఆవిష్కరణ వల్లపు మల్లయ్య అధ్యక్షతన ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. గత పన్నెండు సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మిక సంఘం కొనసాగుతుంది అని వారు తెలిపారు.



## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే

# సంబరాలు..





**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 01:** హక్కులను సాధించుకునేందుకు కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు. కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి, పోరాడి సాధించిన మేడే ను సాధించుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీ బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం నుంచి వివిధ కార్మిక సంఘాల సోదరులతో పట్టణంలో భారీ బైక్ ర్యాలీను నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో బి.ఆర్.టి.యు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను, ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద రైస్ మిల్ డ్రైవర్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన జెండాను మరియు రైల్వే స్టేషన్ గెట్ వద్ద రైల్వే ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డితో కలిసి మిర్యాలగూడ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆవిష్కరించారు. అనంతరం కార్మిక సోదరులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అన్నాభీమోజు నాగార్జున చారీ, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిట్టిబాబు నాయక్, మాజీ వైస్ ఛైర్మన్ యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్దార్థ, కార్మిక విభాగ అధ్యక్షులు ఐల వెంకన్న, పట్టేం శ్రీనివాస్, అంజయ్య, బి.ఆర్.ఎస్ నాయకులు కరీం, చౌగాని బిక్షం, కౌన్సిలర్లు ఇలియాస్, భీమ్లా నాయక్, ఉపాధ్యక్షులు బాసాని గిరి, తెలంగాణ విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి యం.డి షోయబ్, బి.ఆర్.ఎస్ నాయకులు ఖాజా మొయినుద్దీన్, జొన్నలగడ్డ రంగారెడ్డి, పునాటి లక్ష్మీ నారాయణ, మాజీద్, దినేష్, మట్టపల్లి సైదులు యాదవ్, శ్రావణ్ రెడ్డి, ధీరావత్ రవి నాయక్, నల్లగంతుల నాగ భూషణం, జానకి రెడ్డి, కొడిరెక్క మట్టయ్య, సందేశీ అంజన్ రాజు, పద్మశెట్టి కోటేశ్వర రావు, పశ్య శ్రీనివాస రెడ్డి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మన్నెం శ్రీనివాస రెడ్డి, దైదా వెంకటేష్, వడ్డేపల్లి శ్రీనివాస్, ఖాజా, తీరాందాస్ విష్ణు, వినాయక రావు, గౌతం, చిత్రం ఉమా, బూర సైదులు, డైమండ్ చిన్న, పున్న రమేష్ పాల్గొన్నారు.

## ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్

# ఆకస్మిక తనిఖీ..

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 01:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ దిలీబన్ ఐఆర్ఎస్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో ఎన్నికల కోడ్ అమలైన నాటి నుండి నేటి వరకు నమోదు చేసిన కేసుల వివరాలను, స్వాధీనం చేసుకున్న మద్యం,నాటు సారాయి వివరాల రికా ర్డులను పరిశీలించగా నమోదైన కేసులు 83, పట్టుబడిన వ్యక్తుల సంఖ్య 63, స్వాధీ నం చేసుకున్న నాటు సారాయి 850 కి లీటర్లు, ధ్వంసం చేసిన బెల్లం పానకం 52, 350 లీటర్లు,స్వాధీనం చేసుకున్న నల్ల బె ల్లం 1550 కేజీలు, స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు 233 లీటర్లు, పట్టుబడిన వా హనాల సంఖ్య 15గా ఉన్నట్లు రికార్డులను ఆకస్మిక తనిఖీ చేయడం ద్వారా వెల్లడైందని తెలిపారు. అనంతరం వారు వాటి విలువ ను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు ఎక్సైజ్ అధికారులు, సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని అమర్ సింగ్ తండా, భీముడు తండా, కాశి గూడెం,అరిపిరాలతండాలలో దాడులు జరిపి నాటు సారాయి తయారు చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి 40 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని,నాటు సారాయి తయారీకి ఉపయోగించే 16800 లీటర్ల బెల్లం,పంచదార పానకాన్ని సంఘటన స్థలంలోని ధ్వంసం చేసినట్లు తెలిపారు. తొర్రూరు స్టేషన్ నందు జరిగిన కేసుల నమోదు రోజువారి కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేసి, ఎన్నికల ముగిసే వరకు ఎక్సైజ్ నేరాలను నియంత్రించాలని, మద్యం యొక్క నిలువలను రోజువారీగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ దాడులలో ఎన్నికల వ్యయ పరిశీలకులకునితో పాటు ఆర్ నాగేందర్ రావు , వరంగల్ జోన్ అసిస్టెంట్ కమిషనర్ డి.శ్రీనివాసరెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ ఎఈఎస్ఆర్ ప్రవీణ్,ఎఈఎస్ సిహెచ్. నాగేశ్వరరావు సిఐ ఎన్ఫోర్స్మెంట్,ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# సమస్యలపై పార్లమెంట్‌ను స్తంభింప జేశా..

- ఈ గడ్డ వాసనలో పెరిగిన వాడిని
- ఇక్కడే చదువుకున్నా.. ఈ ప్రాంత ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉంది
- కొత్తగూడెం అభివృద్ధిలో తన ముద్ర పుష్కలం
- భద్రాచలం-కొవ్వూరు రైల్వేలైన్ కోసం 120 లేఖలు రాశా
- జిల్లా గొంతుకనై పార్లమెంట్‌లో గళమెత్తా
- మీ వాడిని ఆశీర్వదించండి
- కొత్తగూడెం ప్రకాశం, ప్రగతి మైదానం, సెంట్రల్ పార్క్‌లో వాకర్స్‌ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్మాహించిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ

ఖమ్మం బ్యూరో మాగి ముఖేష్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 01:

బిఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరావు బుధవారం ఉదయం కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్, ప్రగతి మైదానం, సెంట్రల్ పార్క్‌లో మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక వర్గానికి మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఓట్లు అభ్యర్దించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ లో వాకింగ్ కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని వ్యక్తి గతంగా కలిసి తన కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను రాజకీయాల్లోకి రాకముందు పాల్వంచ కేటీపీఎస్‌లో పనిచేసిన రోజులను, ఆనాడు కార్మికులతో, తోటి ఉద్యోగులతో కలిసి మెలిసి ఉన్న పరిస్థితులను అవగతం చేసుకుని, గతస్మృతులను వారితో పంచుకున్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు రెండుసార్లు తనను ఆశీర్వదించి మంచి మెజార్టీ తో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే పార్లమెంట్ సాక్షిగా ఖమ్మం జిల్లా గొంతుకను వినిపించానని ,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, జిల్లా జిల్లా సమస్యలపై పార్లమెంట్లో ప్రస్తావించి సాధించానని చెప్పారు రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, పెండింగ్ విభజన సమస్యలపై గళమెత్తా నని చెప్పారు. పార్లమెంటులో రాష్ట్రం నుంచి ఉన్న బిజెపి ,కాంగ్రెస్ సభ్యులు ఏనాడు రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడలేదని చెప్పారు .కనీసం తాను సాగిస్తున్న పోరాటానికి కూడా సహకరించ లేదని తెలిపారు. ఎంపీలందరూలో తాను అత్యధిక రోజులు పార్లమెంటు హాజరై అందరికంటే ఎక్కువ సంఖ్యలో ప్రశ్నలు అడిగి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పుట్టిన జిల్లా ఖ్యాతిని దేశం నలుమూలల వ్యాపింప జేశానని తెలిపారు. తాను పార్లమెంట్‌లో ఉన్నప్పుడు ఖమ్మం జిల్లా ప్రజల గురించే ఆలోచిస్తానని చెప్పారు. ఈ జిల్లా వాడినైన తనకు పాల్వంచ, కొత్తగూడెంతో ఎంతో అవినాభావ సంబంధం ఉందని, ఈ ప్రాంతంలోనే తాను చదువుకున్నానని చెప్పారు. పాల్వంచలో టెన్త్ వరకు, కొత్తగూడెంలో ఇంటర్ చదివానని , ఇక్కడి ప్రజలతో తనకు అనుబంధం ఉందని చెప్పారు .తెలంగాణ ప్రయోజనాలు కాపాడగలిగే సత్తా ఒక్క బి ఆర్ ఎస్ ఎంపీలకు మాత్రమే ఉందని చెప్పారు .తెలంగాణ ప్రయోజనాలు నెరవేరాలి అన్న ఈ ప్రాంత సమస్యలు పరిష్కరిస్కారం కావాలన్నా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించి కెసిఆర్ కు సంపూర్ణ మద్దతుగా నిలవాలని నామా నాగేశ్వరరావు కోరారు.

భద్రాచలం - కొవ్వూరు రైల్వే లైన్ కోసం పార్లమెంట్ సాక్షిగా ఎంతో పోరాటం చేశానని, కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయమై 120 లేఖలు రాసి కేంద్ర మంత్రులను కలిశానని, ధర్నాలు చేసి పార్లమెంట్ సాక్షిగా కేంద్రాన్ని నిలదీశానని గుర్తు చేశారు. అలాగే ఈ ప్రాంత అభివృద్ధి విషయంలో తన ముద్ర ఉందని చెప్పారు. జాతీయ రహదారి నిర్మాణంలోనూ, నూతన కలెక్టరేట్ నిర్మాణంలోనూ, సింగరేణి సమస్యల పరిష్కారంలో పెద్ద ఎత్తున పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీయడం జరిగిందని చెప్పారు. సింగరేణి సంస్థను కేంద్ర కబంధహస్తాల నుంచి కాపాడటం కోసం పార్ల మెంటును స్తంభింపజేసి పార్లమెంట్ లోని గాంధీ విగ్రహం వద్ద ధర్నాలు కూడా చేయడం జరిగిందని తెలిపారు. సింగరేణి సంస్థ ను ప్రైవేటు పరం కాకుండా కాపాడుకొని కార్మిక వర్గానికి న్యాయం చేయడం జరిగిందని తెలిపారు. కొత్తగూడెంలో మెడికల్ కాలేజీ విషయంలోనూ తన ముద్ర ఉందని నామా గుర్తు చేశారు .కొత్త జిల్లా అయిన కొత్తగూడెంలో నవోదయ విద్యాలయం కోసం అలుపెరగని పోరాటం చేశానని నామ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాపు సీతామహా లక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, పార్టీ రాష్ట్ర నాయకులు మోరే భాస్కర్, పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కొట్టు వెంకటేశ్వరరావు,విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సంకు బాపన ప్రేమ్ దీప్, పాల్వంచ పట్టణ నాయకులు రమణమూర్తి నాయుడు, రేగడి మధు, జవహర్, సింధు తపస్వీ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ ఎంపీగా ఉన్నప్పుడు మల్కాజ్‌గిరిని నాశనం చేశారు

- కాంగ్రెస్ వారికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు..
- రాగిడి లక్ష్మారెడ్డి
- మల్కాజ్ గిరి ప్రాంతంలో గులాబీ జెండా ఎగురుతుంది: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్‌పల్లి:

గత ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని, అలాంటి వారు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం నాడు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా రోడ్ షో నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో కలిసి, రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈసారి ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గణ విజయం సాధిస్తారని ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. భారీ ప్రచారంలో భాగంగా ఓల్డ్ బోయిన్‌పల్లిలోని ప్రియదర్శిని రోడ్, హస్మాత్ పేట్ అంబెడ్కర్ స్టాచు, అంజయ్యనగర్ వరకు రోడ్ షో నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయ ఉట్టిపడేలా తెలంగాణ బోనాలు, ఒగ్గు డప్పులతో డాన్సులతో భారీగా రోడ్ షో సాగింది. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ప్రతి ఒక్కరు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజాలు మర్చిపోలేదని వాటన్నిటిని ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, తమ ప్రభుత్వం పట్ల ప్రజలు విశ్వాసాన్ని ప్రకటిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతిచోట ప్రతి కాలనీలో తమకు విశేషణ స్పందన లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# మే డేకి ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరు



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్ :తెలంగాణ భవన్‌లో నేడు జరిగిన మే డే కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అద్యక్షులు జి.రాంబాబు యాదవ్,పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎల్.రూసింగ్ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ గారు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, పార్టీ నాయకులు ఎంఎన్ శ్రీనివాస్ ప్రదాన కార్యదర్శి నాయకులు ధానకర్ణ చారి, హమాలీ శ్రీనన్న,శివశంకర్, ప్రభాకర్, మాధవరెడ్డి, కిరణ్, శివశంకర్ ,మారుతీప్రసాద్, సంతోష, నిర్మలా రెడ్డి, రాజయ్య, బాలకృష్ణ,సదానందం, అనిల్, రవి, సాంబశివరావు పాల్గొన్నారు.

# దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్‌ను పరామర్శించిన జిల్లా నాయకులు

బోనకల్లు ప్రతినిధి మాగి ముఖేష్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 01:

మొన్న జరిగిన భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆధ్వర్యంలో జరిగిన కొత్తగూడెం జనసభ లో పాల్గొన్న తర్వాత వడదెబ్బకు గురైన దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్ పరామర్శించిన ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతు జ్వాలా ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భోళ్లా బిక్షపతి జిల్లా సీనియర్ నాయకులు జీడుగు వెంకటేశ్వర్లు పరామర్శించారు త్వరగా కోలుకొని పార్టీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా కోరారు పరామర్శించిన వారిలో జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి జంపాల రవి, మండలా ఉపాధ్యక్షుడు బంధం నాగేశ్వరరావు ,యువ మోర్చా మండల అధ్యక్షుడు కాలసాని పరశురాం పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మారుస్తానన్న బీజేపీ, బీఆర్ఎస్‌ను బొందపెట్టాలి

- ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ పొలిటికల్ జేఏసి ముఖ్య నాయకులు సమావేశం
- సమయం ఆసన్నమైంది ఓటుతో తగిన గుణపాఠం చెప్పి తీరాలి
- జిల్లా పొలిటికల్ జేఏసి చైర్మన్ వంగూరి జయశంకర





**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్ మే 2:**

అధికార అహంతో ఉన్న గత ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ, కేంద్రంలో కొనసాగుతున్న బిజెపి పార్టీలకు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయని, రాజ్యాంగాన్ని మారుస్తానాన్న పార్టీలకు తగిన బుద్ధి చెప్పి తీరలని జిల్లా పొలిటికల్ జేఏసీ అధ్యక్షుడు వంగూరు జయశంకర్ అన్నారు. అచ్చంపేట్ పట్టణంలోని తెలంగాణ నాన్ గెజిటేడ్ భవన్ లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ పొలిటికల్ జె ఏ సి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పొలిటికల్ జేఏసీ చైర్మన్ జయశంకర్, గౌరవ అధ్యక్షుడు అవుట శీను, మీడియా ఇంచార్జ్ జెట్టి తిరుపతయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సభధ్యక్షుడిగా గంధం అంతయ్య నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి వంగూరు జయశంకర్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ..... రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపి, బిఆర్ఎస్ లను పార్లమెంటు ఎన్నికల్లో ఓటు ద్వారా ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బిజెపి ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లను రద్దు చేస్తామని అమిత్ షా ఆనాడు మాట్లాడడం జరిగిందన్నారు. మరోసారి దళితులను మోసం చేయడమే నన్నాడు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పె[illegible] భారత రాజ్యాంగాన్ని కాపాడే పార్టీకే తమ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుండి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు, బిజెపి పార్టీ నుండి అభ్యర్థి పోతుగంటి భరత్ ను ప్రజలు నమ్మొద్దన్నారు. ఆ రెండు పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు వ్యతిరేక పార్టీలన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు మీ అమూల్యమైన ఓటుతో తగిన బుద్ధి చెప్పి తీరాలని ఆయన సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఘనంగా చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 01:**

నల్గొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు వారి నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మిర్యాలగూడ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, పాల్గొని చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించి, అనంతరం వారితో కేక్ కట్ చేయించి, మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, యువనేత నల్లమోతు సిద్ధార్థ, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మిర్యాలగూడ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిస్కే ప్రసాద్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వింజం శ్రీధర్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







## మాజీ సీఎం కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ముదిగొండ వాసులు

**ముదిగొండ ప్రతినిధి మాగి ముఖేష్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 01:**

తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ముఖ్యమంత్రివర్యులు టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన ముదిగొండ మండలానికి చెందిన చేకూరి సతీష్ మరియు తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ ముదిగొండ మండల జాగృతి అధ్యక్షులు గాలి రాము గౌడ్ తెలంగాణ ఉద్యమ నాయకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ ని బుధవారం నాడు కొత్తగూడెం సింగరేణి గెస్ట్ హౌస్ లో కలవడం జరిగింది.



## సిపిఐ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం జయప్రదం చేయండి: యంగల ఆనంద్‌రావు

**బోనకల్లు ప్రతినిధి మాగి ముఖేష్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 01:**

బోనకల్ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ రామసహాయం రఘురామిరెడ్డి గారి విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం జయప్రదం చేయండి. గురువారం సిపిఐ మండల కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ నెల 2న ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని ఎస్సార్ గార్డెన్స్ సిపిఐ ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జనరల్ బాడీ లో పాల్గొను నాయకులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే సీపీఐ, రాష్ట్ర కార్యదర్శి, శ్రీ మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు, శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు, కామ్రేడ్ బాగం హేమంత్ రావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, కామ్రేడ్ మహమ్మద్ మౌలానా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, కామ్రేడ్ దండి సురేష్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొననున్నారు. ఈ అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశానికి మండలంలోని శాఖ కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, గ్రామ శాఖ సహాయ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల మండల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





# ఎన్నికలకు సన్నద్ధమవ్వాలి

◆ వీడియా కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 01:** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల మే13 న పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ జరుగనున్న సందర్భంగా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు ఎన్నికలను ప్రశాంత వా తావరణంలో సజావుగా నిర్వహించేందు కు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అదనపు ఎన్నికల అధికారులు లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి రాష్ట్రంలోని జిల్లా ఎన్నికల అధికా రులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి సమావేశ మందిరం నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మే13 న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించేందుకు తమ పార్ల మెంట్ పరిధిలోని ఏర్పాట్లపై




ప్రతీ ఒక్క జిల్లా ఎన్నికల అధికారులు వివరాలు తెలి యజేశారు. ఇందులో భాగంగా జిల్లా ఎన్ని కల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ ఎన్ని కల ప్రవర్తనా నియమావళి అనుసరిస్తూ మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్స్ లో నామినేషన్ దాఖలు చేసిన వారిలో అభ్యర్థుల ఫైనలైజేషన్, గు ర్తుల కేటాయింపు,ఈవియం బ్యాలెట్ పేప ర్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, పోలింగ్ కేం ద్రాలలో సిసి కెమెరాల వెబ్ క్యాస్టింగ్, ఎలక్టరోల్ సమాచారం, ఈవియం ర్యాడమై జేషన్, కమిషనింగ్, వులనరబుల్ మ్యాపిం గ్, సీ విజిల్ కంప్లైంట్స్, సువిధ దరఖా స్తుల అనుమతులు, ఎన్నికలకు నియమిం చిన సిబ్బంది వివరాలు,ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతులు, ఎక్స్పెండించర్ వివరా లు, మీడియా సర్టిఫికేషన్, రూట్ వివరాలు, 12.డి ఓటర్ల తుది జాబితా వంటి వివిధ అంశాలపై వివరించారు. ఈ వీడియో సమావేశంలో ఎం.సిసి నోడల్ అధికారి నర్మద, ఎక్స్పెండించర్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి జీనుగు మరియన్న, మ్యాన్ పవర్ నోడల్ అధికారి సుబ్బారావు, సంక్షేమ నోడల్ అధికారి నాగవాణి, డి.డబ్ల్యుఓ వరలక్ష్మి, అడిషనల్ డి.ఆర్.డి.ఏ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే..

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 01:** బుధవారం డివిజన్ కేంద్రంలోని ఏఐటీయూసీ హమాలీ యూనియన్ 138వ మే డే సందర్భంగా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు సిపిఐ అరుణ పదాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1886 లో అమెరికా దేశంలోనీ చికాగో నగరంలోని కార్మికులు 8గంటల పని దినం కోసం పోరాడుతున్న సందర్భంలో అక్కడి ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించుట మూలంగా వందలాది మంది చనిపోయారని, వేలాదిమంది క్షతగాత్రులు కాబడ్డారని వారి రక్తపు మడుగుల నుండి పుట్టినటువంటి జెండానే ఎర్రజెండా అని అన్నారు. ఈ దేశంలో 1925 లో సిపిఐ ఏర్పాటు నుండి నేటి వరకు ప్రజా, కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు గత పది సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం భజనలకే పరిమితం అవుతున్నదని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మత ఘర్షణలకే ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్నటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఐ ఇండియా కూటమిలో భాగస్వామ్యం ఉన్నదని తెలంగాణ రాష్ట్రంలో ఇండియా కూటమి లో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల పై ఉన్నదని అన్నారు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఓమా బిక్షపతి మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో మేధావులు కవులు కళాకారులు నిర్వహించుకుంటున్న సమావేశంలో ఏబీవీపీ నాయకులు చేసిన దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని దాడికి పాల్పడిన వారిపై క్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల సహాయ కార్యదర్శి బందు మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గణపురం లక్ష్మణ్, మండల నాయకులు కోటగిరి యకాంతం, సివిల్ సప్లై సైదులు, ప్రభాకర్, ట్రాన్స్పోర్ట్ అమాలి యూనియన్ వీరన్న, వెంకన్న, బండల హమాలి నాయకులు మల్లయ్య, ఎల్లయ్య, ఐరన్ అండ్ సిమెంట్ హమాలి నాయకులు చంద్రయ్య, యాకయ్య పెయింటర్స్ యూనియన్ వెంకన్న, పుల్లయ్యతదితరులు పాల్గొన్నారు.





# మల్కాజ్గిరిలో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

◆ కారు గుర్తుకు ఓటేద్దాం మల్కాజ్గిరిని అభివృద్ధి చేసుకుందాం..

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్ డివిజన్ పరిధిలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం లో భాగంగా గాంధీనగర్ అరవింద్ జనప్రియ ఎదురుగా తార కాలనీలలో గడపగడపకు తిరుగుతూ కెసిఆర్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని మల్కాజ్గిరి అభివృద్ధి చెందాలంటే గత 25 సంవత్సరాల నుండి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని వారు కోరారు అనంతరం ఓటర్లందరినీ ఓట్లు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండి ముస్తక్, తిప్పని సంపత్, కుమార్, మహేందర్ ,లింగం వెంకటేష్, సైదులు, మేస్త్రి సుభాష్, ఎల్ఐసి శ్రీనివాస్, అబేది బాయ్, కుతుబ్ బాయ్, రఘువీరారెడ్డి, ధనరాజ్, బుచ్చయ్య, యాదగిరి రెడ్డి, సిద్ధిక్ రబ్బాని, బబ్లు చింటూ తదితరులు పాల్గొన్నారు.




# కార్మికుల అండ ఎర్రజెండా: బంటు వెంకటేశ్వర్లు

**నేటి ఫోకస్ న్యూస్, వేములపల్లి మే 1**

వేములపల్లి మండలంలోని తిమ్మారెడ్డిగూడెంలో మేడే సందర్భంగా ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరించారు ,ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్, సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న, డ్రైవర్స్ యూనియన్ నాయకులు ధైద ఏలియా, భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కత్తుల బిక్షం, మేకల ప్రసాద్ రెడ్డి, రామనుష రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంకన్న శ్రీనివాస్,ఎస్కే రహీం,వెంకన్న, గోపయ్య,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు

◆ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

ఉప్పల్ నియోజకవర్గము మీర్ పేట హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలో మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం, పెయింటర్ సంఘం కార్మిక సేవా సంఘం వారి ఆధ్వర్యంలో తాపీ పెయింటర్ పారిశుద్ధ కార్మికులతో కలిసి జెండా ఎగరేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు కార్మికులందరూ నీకున్న సమస్యలు నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఆ దిశగా నా సహాయ సహకారాలు పూర్తిగా మీకు ఉంటాయని మీకు ఎల్లవేళలా అందులో ఉంటానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, బిఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజ్, భూపతి అశోక్, సాయికుమార్, శివాజీ, నవీన్ గౌడ్, రమేష్, చిన్న దుర్గయ్య, కత్తుల రాజకుమార్, కొయ్యాడ జైపాల్, నరహరి, కర్ణాకర్, మహిళా నాయకులు భాగ్యమ్మ ,జ్యోతి, వివిధ పార్టీ నాయకులు కార్మిక నాయకులు ఇతర సంఘాల కార్మికులు పాల్గొన్నారు.









# కార్మికులకు వ్యతిరేకంగా 4లేబర్ కోడ్లను తెచ్చిన బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలి: శ్రీగణేష్

- 44 కార్మిక చట్టాలను అమలు చేయాలి: నరసింహ
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎనిమిది గంటల పరిధిలోని అమలు చేస్తాం: శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

కార్మికులకు వ్యతిరేకంగా 4 లేబర్ కోడ్లను తెచ్చిన బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్, అన్నారు. నియోజకవర్గంలోని మేడే వేడుకలను అంబేద్కర్ కూరల మార్కెట్ యార్డులో ఏఐటియుసి నాయకుడు నరసింహ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తలసాని శంకర్ యాదవ్ లు మేడే జెండా ఆవిష్కరణ చేసి, అక్కడ నుంచి జూబ్లీ బస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లారు. జూబ్లీ బస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన మేడే వేడుకలకు కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.బి దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు బొట్టు ప్రభాకర్ లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ.... పిఎఫ్, ఈఎస్ఐ గ్రాట్యూటి చట్టాలను అందరికీ అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల ప్రమాద మరణానికి 10 లక్షలు, 5 వేల పెన్షన్ చెల్లించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని చేయకుండా కార్మికులపై పక్షపూరితంగా బిజెపి ప్రభుత్వ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే ఎనిమిది గంటల పని దినాన్ని, కార్మికుల చట్టాలన్నీ అమలు చేస్తామని శ్రీ గణేష్ కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గంగు మాధవ రెడ్డికి ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు గంగు మాధవరెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన సన్మానం చేశారు. బుధవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు పార్టీ కార్యాలయానికి చేరుకుని కార్మిక సంఘం నేతలను ఘనంగా సత్కరించారు. అనంతరం రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులు తెల్లవారుజాము లేచి చెత్త సేకరించి రోడ్లను శుభ్రపరచి ప్రజల ఆరోగ్యం శుభ్రత చేయడంలో ప్రధాన పాత్ర వహిస్తారని అన్నారు. ప్రభుత్వం వీరిని తక్షణమే శాశ్వత ఉద్యోగులుగా నియమించి కనీస వేతనాలు పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోరింగు శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ ఐఎన్టియుసి వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు గిరిజాదేవి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్ నందిమల్ల యాదయ్య బి. కృష్ణ, పరశురాం, ప్రవీణ్ కుమార్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగి వేణు ఎన్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు రోహిత్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అక్షయ్ వెంకన్న యాదవ్ గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# మల్లు రవిని గెలిపించుకుందాం

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని ఎమ్మెల్యే మేఘారెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మార్నింగ్ వాక్ చేస్తూ 21 వ వార్డు హరిజనవాడ కందకం టౌన్ చర్చి 17వ వార్డు మీదుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అనంతరం వనపర్తిని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్ల కేంద్రంలో కూడా కాంగ్రెస్ కూటమి అధికారంలో ఉంటే రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదం అవుతుందని చెప్పారు. బిజెపి టిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో పిసీసీ సభ్యులు శంకర ప్రసాద్ మాజీ మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ నాయకులు పాకనాటి కృష్ణ వెంకటేశ్వర్లు చీర్ల సత్యం విభూది నారాయణ సుమిత్ర యాదగిరి జంపన్న వర్షానాయక్ నక్క రాములు బ్రహ్మాచారి సత్యమ్మ భువనేశ్వరి శ్యామ్ చంద్రకళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# కడుపులో కంతిని తొలగించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ

- దబ్బులు లేక కడుపునొప్పితో బాధపడుతున్న పేదింటి మహిళకు ఆపరేషన్ సక్సెస్
- ఎమ్మెల్యేగా ఉంటూ డాక్టర్ ఉతికి న్యాయం చేస్తున్న వంశీకృష్ణ
- పేద ప్రజలను అక్కున చేర్చుకుంటున్న ఎమ్మెల్యేకు ప్రజా ఆదరణ

అచ్చంపేట ప్రతినిధి ఆర్.భరత్ (నేటి ఫోకస్ న్యూస్) మే 2:

రెక్కాడితే గాని డొక్కాడని ఒప్పేదింటి మహిళకు కడుపులో కంతి ఉండడంతో ఆ మహిళ చెరగని హాస్పిటల్ లేదు, చివరికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అను ఆశ్రయించడంతో సమస్యకు పరిష్కారం దొరికింది. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం పోలిశెట్టి పల్లి గ్రామానికి చెందిన పేదింటి మహిళ రేణుక గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతూ ఇబ్బందులు పడేదని కుటుంబ సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేరవేశారు. విషయమును గమనించి అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం రేణుక కు ఆపరేషన్ చేయడం జరిగింది. కడుపులో మూడు కిలోల కంతి ఆపరేషన్ చేసి బయటకి తీసేయడం జరిగింది. ఎన్నో సంవత్సరాల నుండి కడుపునొప్పితో బాధపడుతున్న రేణుక కు ఆపరేషన్ చేయడంతో వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యే అయిన నుండి నేటి వరకు సీరియస్ గా ఇబ్బంది పడుతున్న వారికి ఆపరేషన్ చేయడం జరిగింది. ఓ పక్క ఎమ్మెల్యేగా ఉంటూ మరోపక్క డాక్టర్ వృత్తికి న్యాయం చేస్తూ ఇబ్బందుల్లో ఉన్న వారిని అక్కున చేర్చుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు మంచి కృష్ణకు నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున నీరాజనం పలుకుతున్నారు. ఇలాంటి ఎమ్మెల్యే మా ప్రాంతానికి ఉండడంతోపాటు డాక్టర్ గా సేవలందిస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు అక్కున చేర్చుకొని నేనున్నానంటూ ధైర్యం ఇస్తూ ముందుకు వెళుతున్న సందర్భంగా ప్రజలు వర్షాతిత్వనాలు వ్యక్తం చేస్తున్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**– కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్: మండల పరిధిలోని గట్ల ఖానాపూర్ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. గ్రామానికి చెందిన ఎంపీటీసీ దామోదర్, మాజీ సర్పంచ్ వెంకటేష్ ల నేతృత్వంలో సుమారు 40 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే మెగా రెడ్డి తన నివాసంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లు రవి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు మహేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బజారు హమాలీలు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బజారు హమాలీ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో 80 మంది హమాలీలకు ఎమ్మెల్యే మెగా రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హమాలీల సమస్యలను ఎన్నికల తర్వాత పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ సిపిఐ జిల్లా నాయకులు గోపాల కృష్ణ టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్ శివకుమార్ బొడ్డుపల్లి సతీష్ బ్రహ్మచారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌పై తిరుగుబాటు ప్రారంభమైంది

- బిఆర్ఎస్ అధికార ప్రతినిధి శ్రీధర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమైందని బిఆర్ఎస్ అధికార ప్రతినిధి వాటికి శ్రీధర్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం శ్రీరంగాపురం మండలం నాగరాలలో బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తరపున ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతు బీమా, రైతు బంధు, ధాన్యం కొనుగోలు బోనస్, మహిళలకు 2,500, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, యువతులకు స్కూటీలు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, యువతకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి వంటి హామీలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆరోపించారు. మంచి ఉన్నత విద్యావంతుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఓట్లు వేసి గెలిపిస్తే బడుగు బలహీన వర్గాల పక్షాన పార్లమెంటులో కొట్లాడి సమస్యల సాధనకు కృషి చేస్తారని ఓటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యక్షులు వెంకట స్వామి సింగిల్విండో చైర్మన్ జగన్నాథం నాయుడు సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాధాకృష్ణ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి పృథ్వీరాజ్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి అంజి యాదవ్ సత్యం యాదవ్ రజిని శ్రీనివాసులు ఆంజనేయులు, పరశురాం పాల్గొన్నారు.



## శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం

- రాయిగడ్డ యువతకు వాలీబాల్ కిట్ అందజేసిన రాగి వేణు

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్: శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగి వేణు అన్నారు. బుధవారం ఒకటవ వార్డు రాయిగడ్డ వీధికి చెందిన యువతకు ఆయన వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత సెల్ ఫోన్ ల మోజులో పడి క్రీడలకు దూరం అవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకుండా కట్టడి చేయాలని వాటి వల్ల కళ్ళు దెబ్బ తినడంతో పాటు మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరికి క్రీడలపై ఆసక్తి పెరిగేలా యువతకు దాతలు ముందుకు వచ్చి క్రీడా పరికరాలు అందజేయాలని సూచించారు.



నేటి ఫోకస్ న్యూస్

గురువారం 02, మే 2024

# మృతుడు మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మే 01:** పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, పదకొడవ వార్డు మాజీ వార్డు సభ్యులు జంజిరాల మనోహర్ తండ్రి మల్లయ్య అనారోగ్యం తో మృతి చెందగా బుధవారం ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చా%శీ%ర్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరామర్శించారు. మల్లయ్య చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. మల్లయ్య మొదటినుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేశాడని ఆయన సేవలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మరువదన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పీ సీ సీ మాజీ సభ్యుడు



కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య , వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు పెదగాని సోమయ్య,చాపల బాపురెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ నర్కూటి గజానంద్,కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, కందాడి అచ్చిరెడ్డి, కుషాల్, భాస్కర్ రెడ్డి,ముద్దసాని సురేష్, రెడ్డబోయిన రవి, సోమయ్య, వన్నల సాగర్, జంజిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆదేశానుసారం బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఒకటవ వార్డు రాయి గడ్డ వీధిలో ఇంటింటి ప్రచారం చేపట్టినట్లు యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రాగి అక్షయ్ కుమార్ తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి విజయం కోసం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల కరపత్రికను ఇంటింటికి అందజేసి కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు వేయాలని కోరారు. అనంతరం కూరగాయల మార్కెట్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్ ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్ 30వ వార్డు అధ్యక్షులు నవీన్ యూత్ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఇర్ఫాన్ దిలీప్ పవన్ నిఖిల్ అల్తా నజీర్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఎస్ఎల్ఎన్ రమేష్ మాధవి దంపతుల వివాహ దినోత్సవం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఎస్ఎల్ఎన్ రమేష్ మాధవి దంపతుల వివాహ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తన నివాసంలో అత్యంత నిరాడంబరంగా జరుపుకున్న వివాహ దినోత్సవ వేడుకకు తన ఆప్త మిత్రులు హాజరై శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే మేఘా రెడ్డికి అత్యంత ఆప్తుడు కావడం వల్ల ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ఆయన ఫోన్ చేసి రమేష్ మాధవి దంపతులకు పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, మారం బాలీశ్వరయ్య, నాగబంది యాదగిరి శెట్టి, అంగడి నరేందర్, కృష్ణమోహన్, శ్రీధర్, గోనూరు యాదగిరి, సురేందర్ రెడ్డి, లక్కాకుల సతీష్ కుమార్, శేఖర్ సాగర్, జి శ్రీనివాస యాదవ్, యాపర్ల రామ్ రెడ్డి, గోనూరు రాజు, దేవరాజు, సతీష్ యాదవ్, వెంకటేష్, బ్రహ్మం చారి, నక్క రాములు యాదవ్, చీర్ల సత్యం సాగర్, ఖాజా బాబా, అశోక్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.



# మే 3న కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:** తెలంగాణ ఉద్యమ నేత విష్ణువర్ధన్ గౌడ్ నేతృత్వంలో మే 3న సుమారు 500 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చర్యలు చేపట్టారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డిల సమక్షంలో వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిసింది. మొదట చింతల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి భారీ బైక్ ర్యాలీ ద్వారా రామాలయం చేరుకొని అక్కడి నుంచి పొట్టి శ్రీరాములు విగ్రహం గుండా కొత్త బస్టాండ్, రాజీవ్ చౌక్, వివేకానంద చౌరస్తా మీదుగా దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ కు చేరుకొని ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పైన పేర్కొన్న ప్రముఖ నేతల ద్వారా కాంగ్రెస్ కండువాలు తప్పుకోనున్నట్లు విష్ణువర్ధన్ గౌడ్ తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం తాము స్థానిక నాయకత్వంతో కలిసి ముందుకు సాగనున్నట్లు వారు తెలిపారు.



# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** కార్మికుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని నాగర్ కర్నూల్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మే డే సందర్భంగా రాజీవ్ చౌక్ లో భవన నిర్మాణం ఆటో డ్రైవర్ హమాలీ స్ట్రీట్ వండర్స్ రైతు కూలీ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. కర్షకులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని రంగాలలో పనిచేసే కార్మికులు ఐక్యతతో ఉండాలని తనను ఎంపీగా గెలిపిస్తే కార్మికుల సమస్యలను పార్లమెంటులో లేవనెత్తి వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత అమలు పేరుతో నిండా ముంచిందని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఎన్నికల ఇన్చార్జ్ బైకని శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మీడియా ఇన్చార్జి అభిలాష్ రావు వాకిటి శ్రీధర్ తిరుమల గంధం బాల పేరు మాణిక్యం ధర్మ మహేశ్వర్ రెడ్డి కంచరవి నాగన్న యాదవ్ బండారు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని అధిరోహించి జిల్లాకు పేరు తేవాలి

- సానియాను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** ఎంచుకున్న లక్ష్యాన్ని అధిరోహించి వనపర్తి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సయ్యద్ అక్తర్, పట్టణ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు హనీస్ కోరారు. వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీకి చెందిన సానియా అనే విద్యార్థిని ఇంటర్ ఒకేషనల్ లో 1000/960 మార్కులు సాధించి వనపర్తి టౌన్ ఫస్ట్ గా నిలిచింది. ఈ సందర్భంగా బుధవారం వారు సానియాను శాలువా, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కృషి,పట్టుదలతో చదువుకొని అందరికీ ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చని వారు గుర్తు చేశారు.

